స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 29 : గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బందిని సంసిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నిక కమిషనర్ పార్థసారథి అధికారులకు సూచించారు. గురువారం ఆయన కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడం జరుగుతుందని, ముందుగా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, చివరకు మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లు ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షణ జరపాలని సూచించారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే పార్టీలకు అతీతంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వంతో కూడుకొని ఉంటాయని, ఏమాత్రం అజాగ్రత్తకు తావివ్వకుండా, ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు తెలిపారు. వీసీలో పాల్గొన్న కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియను తక్షణమే చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ 6న ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువరించి అభ్యంతరాలు స్వీకరించాలని, సెప్టెంబర్ 21నతుది ఓటరు జాబితాను వెలువరించాల్సి ఉంటుందన్నారు. అంతకుముందు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జాగ్రత్తలు వివరించారు. ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బ్యాక్సులు, ఇతర ఎన్నికల సామగ్రిని సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ చట్టం-2018తోపాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా మండలస్థాయిలో ప్రత్యేక ఎన్నికల సెల్‌ను నెలకొల్పి, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చూడాలని సూచించారు. ఒక వార్డులోని ఓటరుకు మరో వార్డులో ఓటు హక్కు ఉండకుండా జాగ్రత్త వహించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్ల ఓటు ఒకేచోట ఉండేలా ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్‌రావు, డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్, అచ్చంపేట ఆర్డీవో మాధవి పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్లు, అధికారులు

మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 29 : మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల్లో వెంటనే యాంటీడ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. డిగ్రీ కళాశాలల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా ఎస్పీతో కలిసి అవగాహన సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలో వివిధ వర్గాలు, స్వచ్ఛంద సంస్థల వారు మాదకద్రవ్యాల నిరోధానికి తమవంతు సహకారం అందించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు, రవాణాలపై పటిష్ట నిఘా ఉంచాలన్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి

నూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ సంతోష్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటరు నమోదు, సవరణ పత్రాలకు సంబంధించి పలు మార్పులు చేసిందన్నారు. ఓటరు జాబితా నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుప్రక్రియను నిర్వహించామన్నారు.

మౌలిక వసతులపై చొరవ చూపాలి

గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ చాంబర్‌లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనపై ఎస్సీ గురుకుల పాఠశాలల అద్దె భవనాల యజమానులు, సంక్షేమ అధికారులతో సమీక్షా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, బోధన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువు, ఆరోగ్యపై ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ ఉంచాలన్నారు. విధిగా మరుగుదొడ్ల సౌకర్యం ఉండాలని, పనులు చేపట్టకముందు, చేపట్టిన తర్వాత ఫొటోలు తీసి ప్రత్యేకాధికారులకు పంపించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, డీఈవో గోవిందరాజులు, సోషల్ వెల్ఫేర్ అధికారి రాంలాల్, వైద్య ఆరోగ్యశాఖాధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తిమ్మాజిపేట, ఆగస్టు 29 : మండల కేంద్రంలో పాఠశాల (ఎస్‌జీఎఫ్) క్రీడాలను గురువారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జ్యోతి ప్రజ్వలన చేసి మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడాకారులతో కరచాలనం చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. క్రీడాకారులు గెలుపొటములను సమానంగా తీసుకొవాలన్నారు. అలాగే 1999-2000 సంవత్సరం పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలో పాఠశాలకు రూ.50వేల విలువైన మైక్‌సెట్‌ను అందజేశారు. వారిని ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌రెడ్డి, జీహెచ్ఎం సత్యనారాయణ శెట్టి పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పెద్దకొత్తపల్లి : బహుమతులు అందజేస్తున్న సిబ్బంది

లింగాల, ఆగస్టు 29 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషలో విశేష కృషి చేసిన సాహితీవేత్తలు, కవుల సంబంధించిన చిత్రకళా ప్రదర్శన చేయించారు. తెలుగు భాష గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. తెలుగు బోధించే ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బషీర్‌అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 29: ప్రపంచ తెలుగు దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని వెన్నచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం క్రీడల్లోనైపుణ్యం పొందిన విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ రవికుమార్, విండో మాజీ చైర్మన్ బాలస్వామిలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పత్తి పంటపై క్షేత్రప్రదర్శన

బిజినేపల్లి, ఆగస్టు 29: మండలంలోని గుడ్లనర్వ, మంగనూర్ గ్రామాల్లో పాలెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం గురువారం పత్తిపంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాయ ఏర్పడే దశలో ఉందన్నారు. వర్షాలు అధికంగా కురవడంతో పంట భాగా ఎత్తుకు పెరిగి గుబురుగా ఏర్పడిందన్నారు. ఇలాంటి వాతావరణ పరిస్థితుల్లో పంటకు రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉందని, వాటి నివారణకోసం శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించి మందులను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, రైతులు ఉన్నారు.

PUBLIC NOTICE

Dated: 29.08.2024

The General Public are hereby informed that my client Sri.**Gudivada Subba Rao,** S/o. **Gudivada Ramulu,** Aged about 52 years. Occ: Agriculture. R/o. H.No. 3-15-195, B8/4, Bahar Block 8, Sahara States, Mansoorabad, L.B.Nagar, Ranga Reddy District - (Aadhar No. **8110 0386 9462**) was in the custody of the original documents pertains to his agriculture lands and on 26-07-2024 while he was personal work at Tahsildar Office. Urokonda, he has lost the Plastic Cover Bag contains the above said Original Registered Sale Deeds bearing document Nos.**1178/2021** and Sale Deed No.**1179/2021** both Dated 19-08-2021 (which is stands on his name) and to that effect my client also lodged a complaint before police officials through mee-seva. If any person or person(s) who came across the custody of the above said Original Registered Sale Deeds bearing document Nos.**1178/2021** and Sale Deed No.**1179/2021** both Dated 19-08-2021 be pleased to hand-over to the undersigned or to my client.

A.MUKULITHA DEVI, Advocate
#4-8-119. Plot Nos.37 & 38. Siddi Vinayaka Nagar. Road No.3. Hayatnagar. R.R.District, Ph.No: **92919.56663**

కాంగ్రెస్ నాయకులకు అడ్డాగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

- ప్రభుత్వ, పేదల భూములు కబ్జా చేస్తున్న వైట్ కాలర్ నేరస్థులు
- పదవికే వన్నె తెచ్చిన నాయకుడు ఎడ్మ కిష్టారెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు ఏ గ్రామానికైనా వెళ్తాం
- కాంగ్రెస్ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, ఆగస్టు 29 : నియోజక వర్గ అభివృద్ధికి అధికారులతో సమీక్ష సమావేశాల కోసం, పని ఒత్తిడిలో ఉన్న ఎమ్మెల్యే కాసేపు సేద దీరే లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం కాంగ్రెస్ నాయకులకు అడ్డగా మారిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పుట్టిన రోజు కేక్‌లను కోసేందుకు తప్పా.. ఇప్పటి వరకు ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమం క్యాంప్ కార్యాలయంలో జరగలేదని బీఆర్ఎస్ నాయకులు విరుచుకుపడ్డారు. గురువారం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీఏసీసీ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు కళ్లు తెరిచి చూడలేని ధృతరాష్ట్రుని వారుసులుగా మారారని ఎద్దేవా చేశారు. కళ్లు తెరుచుకుని ఏ గ్రామానికి వచ్చినా బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూపిస్తామని వారు సవాల్ విసిరారు. అధికారం వచ్చి 8 నెలలు కూడా పూర్తి కాకముందే నియోజకవర్గంలోని కొందరు కాంగ్రెస్ నాయకులు వైట్ కాలర్ నేరస్థులుగా మారి ప్రభుత్వ, పేద ప్రజల భూములు కొల్లగొడుతున్నారన్నారు. అవసరం వచ్చినప్పుడు బహిర్గతం చేస్తామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డిపై అవినీతి ఆరోపణలు చేయడమంటే ఆకాశంపై ఉమ్మి వేయడమేనని హితవు పలికారు. స్వయంగా మీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ మధ్య కల్వకుర్తిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ నీతి నిజాయితీలకు మారుపేరు, పదవులకే వన్నె తెచ్చిన వ్యక్తి ఎడ్మ కిష్టారెడ్డి అని చెప్పడం మీ చెవులకు వినిపించలేదా అని ప్రశ్నించారు. మీరు చెబుతున్న అవినీతి అంశంలో అప్పుడు మంత్రిగా చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలుగా జూపల్లి కృష్ణారావు, వంశీకృష్ణ కూడా ఉన్నారని, వారికి కూడా డబ్బులు ముట్టినట్లేనని మీరు అనుకుంటున్నారా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఇక ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తే తాము కూడా పార్టీ కార్యక్రమాలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని వినియోగిస్తామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ సైదులు గౌడ్, తాహేర్ అలీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నాగర్‌కర్నూల్ : తూడుకుర్తిలో రాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 29: నాగర్‌కర్నూల్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ క్రీడామైదానంలో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అదేవిధంగా జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల విద్యార్థులచే 2కే రన్ నిర్వహించారు. అనంతరం బాలబాలికలు ర్యాలీగా గ్రామ కూడలిలో అంబేద్కర్ విగ్రహం నుంచి ర్యాలీ చేపట్టారు. రెండు కిలోమీటర్ల మేర సల్కర్‌పేట గ్రామం వరకు 2కే రన్ చేపట్టారు. కార్యక్రమంలో శ్రీను, కరాటే అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ రవికుమార్, మల్లేశ్, వెంకటస్వామి, అశోక్, శేఖర్, ఉపాధ్యాయులు రాధమ్మ, విమలాదేవి, సఫియా సుల్తానా, రాధ, పద్మమ్మ, అంజయ్య, మురళీధర్, కృష్ణ మోహన్, ప్రకాశ్‌బాబు, కరుణాకర్‌రెడ్డి, ప్రసాద్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి : కేక్‌కట్ చేస్తున్న క్రీడాకారులు

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 29 : కల్వకుర్తి పట్టణంలోని మినీ స్టేడియం వద్ద కల్వకుర్తి ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖేల్‌రత్నా మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి క్రీడాకారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని తోటపల్లి, గుండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్, సభ్యులు విజయభాస్కర్, సదానందంగౌడ్, వెంకటేశ్, ప్రిన్సిపాల్ రాంరెడ్డి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, పీడీలు ప్రకాశ్, పురంచంద్, పీఈటీలు ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, ఆగస్టు 29 : అచ్చంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు, స్పీచ్, ఫన్నీ గేమ్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోపాల్, పీడీ చంద్రకళ, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు బ్రహ్మేంద్ర యాదవ్, ఉపాధ్యాయులు స్వామిలాల్, శంకర్, శ్రీలత, మౌనిక, కృష్ణయ్య, శ్రీను, సూర్య, సురేశ్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 29: మండలంలోని నందివడ్డెమాన్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి క్లాస్‌మెట్‌క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాఘవేందర్, హన్మంతురెడ్డి, లక్ష్మిపతి, పరమేశ్వరయ్య, చంద్రమోహన్‌రెడ్డి, కృష్ణకుమార్ ఉన్నారు.

కేజీబీవీలో దరఖాస్తులకు ఆహ్వానం

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 29 : కల్వకుర్తి పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో అటెండర్, సహాయ వంట మనిషి ఖాళీల భర్తీ చేయుటకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఎంఈవో శంకర్‌నాయక్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. అటెండర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు పదో తరగతి పాసై ఉండాలని సహాయ వంట మనిషికై ఏడో తరగతి పాసైన వారు సెప్టెంబర్ 3వ తేదీలోగా కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

రుణమాఫీకి..

తిమ్మాజిపేట, ఆగస్టు 29 : రూ.2లక్షల రుణమాఫీ కోసం రేషన్ కార్డులు లేని రైతులు తమ దరఖాస్తులను అందించాలని మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులు లేని వారి కుటుంబ నిర్ధారణ కోసం కస్టర్ల వారీగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు తిమ్మాజిపేట, గుమ్మకొండ, మారేపల్లి, ఇప్పలపల్లి, పోతిరెడ్డిపల్లి, ఆవంచ, కోడుపర్తి కస్టర్ల పరిధిలో ఆయా గ్రామాల రైతుల నుంచి ఏఈవో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తిరూరల్, ఆగస్టు 29 : కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని చైతన్య పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీచైతన్య టెక్నో పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ పాఠశాలపై ఎంఈవో విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సంతోష్, మోహన్, మహేందర్, రామ్, సాయి, కార్తిక్, చరణ్ ఉన్నారు.

పాఠశాల తనిఖీ

తాడూరు, ఆగస్టు 29 : మండలంలోని భలాన్‌పల్లి, ఎట్టిధర్‌పల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సిర్సవాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రమేశ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఏ1, బేస్ లైన్ నిర్వాహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ మల్లారెడ్డి ఉన్నారు.

రెడ్డి సంఘం భవనం ప్రారంభం

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఉప్పునుంతల, ఆగస్టు 29 : మండల కేంద్రంలో గురువారం రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన రెడ్డి సంఘం భవనాన్ని ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో భవనాన్ని నిర్మించుకోవడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సుభాశ్‌రెడ్డి, చిన్నజంగిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, అనంతారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అచ్చుతారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

అమ్మపల్లిలో వైద్య శిబిరం

ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

తిమ్మాజిపేట, ఆగస్టు 29 : డెంగీ లక్షణాలతో బాలుడు మృతి చెందిన విషయాన్ని నమస్తే తెలంగాణ ప్రచురించడంతో వైద్యసిబ్బంది కదిలి గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని అమ్మపల్లిలో హన్విత్ తేజా తీవ్ర జ్వరంతో బాధపడుతూ, డెంగీ లక్షణాలతో మంగళవారం మృతి చెందాడు. ఆ విషయాన్ని బుధవారం నమస్తే తెలంగాణ ప్రచురించడంతో తిమ్మాజిపేట, ఆవంచ పీహెచ్‌సీల ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 223 ఇండ్లకు వెళ్లి జ్వర సర్వే చేపట్టి 48 మందికి వైద్య పరీక్ష లు నిర్వహించారు. అందులో ముగ్గురికి మాత్రమే జ్వరం ఉందని, మిగిలిన వారంతా ఆరోగ్యంగా ఉన్నట్లు పీహెచ్‌సీ ఫార్మసీస్ట్ బాలరాజు తెలిపారు. అనంతరం స్థానిక పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు కల్పన, ఇస్మాయిల్, సిబ్బంది రాణి, జ్యోతి, మంజుల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ నిర్ధారణ సర్వేకు సహకరించాలి



సిరుసనగండ్లలో వివరాలు నమోదు చేస్తున్న ఏవో తనూజ

చారకొండ, ఆగస్టు 29 : వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతులు కుటుంబ నిర్ధారణ సర్వేకు సహకరించాలని ఏవో తనూజ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మాయిపల్లి, సిరుసనగండ్ల గ్రామాల్లో రేషన్ కార్డు లేని రైతుల నుంచి కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అర్హులుగా ఉండి రూ.2లక్షల వరకు రుణమాఫీ కాని రైతులు ఆధార్‌కార్డు, పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ తదితర పత్రాలు తీసుకొచ్చి ఏఈవో వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా శుక్రవారం జూపల్లి రైతువేదికలో కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈవో వంశీ రైతులు, పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపజేయాలి

- రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.15వేలు ఇవ్వాలి
- ఆయా రెవెన్యూ కార్యాలయాల వద్ద సీపీఎం నాయకుల ధర్నా

నాగర్‌కర్నూల్ : ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 29 : షరతులు లేకుండా ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా 55 శాతం మంది రైతులకు రుణమాఫీ అందలేదన్నారు. ఎలాంటి నిబంధనలు, షరతులు లేకుండా వెంటనే రుణాలను మాఫీ చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, గీత, మాజీ ఎంపీటీసీ యాదయ్య, మండల కార్యదర్శి అశోక్, తాడూరు మండల కార్యదర్శి సుభాశ్, బాలగౌడ్, సురేశ్, విజయగౌడ్, రామకృష్ణ, లింగం, రాహుల్, క్రాంతి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేటరూరల్, ఆగస్టు 29 : అర్హులైన రైతులకు రూ.2లక్షల రుణమాఫీని ఎటువంటి అంక్షలు లేకుండా మాఫీ చేయాలని గురువారం రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి సీ